ఆంధ్రజ్యోతి

**Saturday, September 18th, 2010**

# జైన్ పాఠశాలకు నాబెడ్ గుర్తింపు




అక్రిడేషన్‌ను అందుకుంటున్న గ్రూప్ చైర్మన్ డా.ఆర్.చెన్‌రాజ్ జైన్

బెంగుళూరు, సెప్టెంబర్ 17 (ఆన్‌లైన్) : జైన్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రతిష్టాత్మక నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ (నాబెడ్) గుర్తింపు లభించింది. క్వాలిటీ స్కూల్ గవర్నెన్స్‌కు గాను ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పొందినట్లు జైన్ విద్యా సంస్థల గ్రూప్ చైర్మన్ డా.ఆర్.చెన్‌రాజ్ జైన్ వెల్లడించారు. గుర్తింపు స్వీకార కార్యక్రమంలో జైన్ యూనివర్శిటీ వైస్‌చాన్సెలర్ డా.ఎన్.సుందరరాజన్, జైన్ హెరిటేజ్ పాఠశాల ప్రిన్సిపాల్ అర్చనా విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ గిరిధర్ జ్ఞాని చేతుల మీదుగా ఈ గుర్తింపును అందుకున్నారు.